తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం 29 మార్చి 2026
పేజీలు : 8



## అధికారుల వేధింపులతో
# రికార్డు అసిస్టెంట్ బలి?

- మాడుగులపల్లి తాసిల్దార్ కార్యాలయంలో అంతర్గత పోరు
- కార్యాలయంలో నెలకొన్న గందరగోళం
- విశ్వసనీయ వర్గాల సమాచారం




**మాడుగులపల్లి, మార్చి 26 (జనంసాక్షి):** మాడుగులపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ప్రస్తుతం వివాదాలకు నిలయంగా మారింది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన చోట అధికారుల మధ్య సమన్వయం లోపించి, కింది స్థాయి సిబ్బందిపై వేధింపులు పరాకాష్టకు చేరాయని విశ్వసనీయ సమాచారం ముఖ్యంగా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఒక రికార్డు అసిస్టెంట్‌ను లక్ష్యంగా చేసుకుని స్థానిక తాసిల్దార్,డీటీ (డిప్యూటీ తాసిల్దార్) తీవ్రస్థాయిలో వేధింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.

**ఆఫీసులో అశాంతి పడకేసిన పాలన**

గత కొంతకాలంగా ఈ కార్యాలయంలో అధికారుల మధ్య సయోధ్య లేకపోవడంతో పని వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నట్లు సమాచారం రికార్డు అసిస్టెంట్‌పై పని ఒత్తిడి పెంచడమే కాకుండా, చిన్న చిన్న కారణాలతో వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, దీనివల్ల సదరు ఉద్యోగి తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని కార్యాలయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి ఉన్నతాధికారుల అండదండలతోనే ఈ వేధింపులు జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి

**గందరగోళంలో సామాన్య ప్రజలు**

అధికారుల మధ్య జరుగుతున్న ఈ అంతర్గత యుద్ధం కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఫైళ్ల కదలిక మందగించడం, ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం జరగడంతో కార్యాలయానికి వచ్చే ప్రజలు అయోమయానికి గురవుతున్నారు అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు

**జిల్లా ఉన్నతాధికారులు స్పందిస్తారా?**

మాడుగులపల్లి కార్యాలయంలో నెలకొన్న ఈ గందరగోళ పరిస్థితిపై జిల్లా కలెక్టర్,రెవెన్యూ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, సిబ్బందిని వేధిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కార్యాలయ పనితీరును గాడిలో పెట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు వివరణ కోరగా రికార్డ్ అసిస్టెంట్ ని తొలగించడానికి నాకు ఏం సంబంధం లేదు తాసిల్దార్ కి తెలుసు అని వారి సమాధానం ఇచ్చారు.



## రోడ్ టాక్సీ చెల్లించని ట్రాక్టర్ల పట్టివేత సీజ్

**పెన్ పహాడ్ మార్చి 28 (జనంసాక్షి) :**
రోడ్ టాక్సీ చెల్లించని రెండు ట్రాక్టర్లను ఆర్టిఏ అధికారులు మండల కేంద్రంలో పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఎ అధికారులు సంపత్ గౌడ్, సతీష్ కుమార్ మాట్లాడుతూ మూడు నెలలకోసారి ప్రభుత్వానికి చెల్లించాల్సిన రోడ్ టాక్సీ చెల్లించని డాక్టర్లు పట్టు పడితే మూడు రెట్ల జరిమానా ఉంటుందని, కమర్షియల్ ట్రాక్టర్ల యజమానులు తప్పక టాక్సీ చెల్లించుకోవాలని సూచించారు. పట్టుబడిన ట్రాక్టర్లు మండలంలోని లాల్ సింగ్ తండా, మహమ్మదాపురం గ్రామానికి చెందినవిగా తెలిపారు. తిరిగి అనుమతి పొందే వరకు ఈ ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు తెలిపారు..

## వైద్యం బాగుండాలి..
# వసతులు పెరగాలి!

వార్తా లోపలి పేజీలో




## సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి సీపీఐ

**సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు**

**సూర్యాపేట(జనంసాక్షి):**
ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి 10వ తేదీ వరకు నిర్వహించే ఇంటింటికి సీపీఐ కార్యక్రమానికి ప్రజా విరాళాలు అందించి ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవనంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సూర్యాపేట, తుంగతుర్తి నియోజవర్గ స్థాయి, జిల్లా కౌన్సిల్, ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను అమలు చేసే వరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడేందుకు సీపీఐ సిద్ధంగా ఉందని అన్నారు. ఇంటి స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, గుగులోతు రాజా రాం, పెంద్ర కృష్ణ, తిరుమలగిరి మండల కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె ఫయాజ్, నీలా శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి జంపాల మల్లయ్య, నియోజవర్గ మహిళ సంఘం అధ్యక్షురాలు దేశగాని హేమలత తదితరులు పాల్గొన్నారు.

# రామనామ స్మరణలతో రథోత్సవం ఊరేగింపు

- భక్తి శ్రద్ధలతో రథోత్సవాన్ని లాగిన భక్తులు
- రథోత్సవానికి అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ పూజలు
- రథోత్సవ వేడుకలకు వేలాదిగా తరలివచ్చిన భక్తజనులు



**కొండమల్లేపల్లి, మార్చి 28 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజు శనివారం ఉదయం రథోత్సవంలో ముందుగా భారతదేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలని దేశంలో అగ్నిప్రమాదాలు వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. భక్తుల రామనామ స్మరణలతో వేదమంత్రాల నడుమ ఉదయం గం. 8. 30లకు రథోత్సవం ప్రారంభమైంది. పాత ఊరు అభయాంజనేయస్వామి దేవాలయం నుండి రథోత్సవంను ప్రారంభించి పట్టణంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, భక్తుల కోలాహాల నడుమ అంగరంగ వైభవంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవంకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పడుతూ జై శ్రీరామ్ నినాదంతో మార్మోగించారు. పుర వీధుల గుండా సాగిన రథోత్సవానికి మహిళలు రథానికి అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ పూజలు చేశారు. వీధులు మొత్తం రామనామ స్మరణతో మార్మోగాయి. భక్తులు బిందెలతో నీళ్లుపోసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా స్వాగతం పలికారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో పట్టణంతోపాటు పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్, విద్యుత్, రెవిన్యూ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ రథోత్సవం ముందుకు సాగింది. రథోత్సవం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా రథోత్సవ కార్యక్రమం ముగిసేవరకు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా రథోత్సవంలో పాల్గొన్నారు. శ్రీరామ నవమి రథోత్సవ ఊరేగింపులో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్, గుడిపల్లి ఎస్ఐ నరసింహులు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ సభ్యులు, భక్తజనులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం బాగుండాలి.. వసతులు పెరగాలి!

❑ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ బలరాం నాయక్

**మణుగూరు, మార్చి 28 (జనంసాక్షి);**
గిరిజనులు ఆదివాసీలు అధిక సంఖ్యలో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి అయిన తర్వాత తన తొలి పర్యటనలో భాగంగా, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ శనివారం మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆయనతోపాటు సాయినేని వెంకటేశ్వర్లు గురజాల గోపి ఉన్నారు. మెడికల్ ఆఫీసర్ గౌరీ ప్రసాద్, కంటి వైద్యులు సంజీవరావు, వైద్యులు వైద్య సిబ్బంది బలరాం నాయక్ కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మొదట ఆసుపత్రిలోని వివిధ వార్డులలోని రోగులను వైద్యం ఎలా అందుతుందని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రికి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. గతం కంటే ఇప్పుడు రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని ఇంకా అదనపు గదులు అవసరముందని దీంతోపాటు సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, బయో మెడికల్ వేస్ట్ నిల్వ ఉంచే గది, సమావేశ గది, డైట్ ట్రాలీ, సి ఆర్మ్ మిషిన్, ఆర్తో పరికరాలు, శస్త్ర చికిత్స గది, ఎయిర్ లెస్ అంబులెన్స్ , ఎమర్జెన్సీ గదులతో పాటు ఎయిర్ కండిషనర్, రోగుల









సహాయకులకు శౌచలయాలు అవసరముందని గౌరీ ప్రసాద్ వివరించారు. వెంటనే సింగరేణి డిజిఎం పర్సనల్ రమేష్ తో చరవాణిలో మాట్లాడి ఆసుపత్రికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అవసరమైతే సింగరేణి సిఎండి ని, వైద్య విధాన పరిషత్ శాఖ మాత్యులు రాజనర్సింహ తో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సూపర్నెంట్ గౌరీ ప్రసాద్ వైద్యులు వైద్య సిబ్బంది శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి, సాయినేని వెంకటేశ్వర్లు, సంజీవరెడ్డి, కంటి వైద్యులు సంజీవరావు డాక్టర్ నిశాంత్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఉపేందర్, నర్సింగ్ , ల్యాబ్ టెక్నీషియన్స్ శివ, క్రాంతి, తిరుమల రావు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ధర్మానికి ప్రతిరూపం ఆదర్శవంతమైన పాలనకు

# నిదర్శనం శ్రీరాముడు

## కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్

**కొండమల్లేపల్లి, మార్చి 28 (జనంసాక్షి):**
ధర్మానికి ప్రతిరూపం ఆదర్శవంతమైన పాలనకు నిదర్శనం శ్రీరాముడు అని కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ ముగింపు వేడుకలకు హాజరై శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు చూపిన మార్గంలో నడుస్తూ సుభిక్షమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. రామయ్య ధర్మం నిజాయితీ సహనం కర్తవ్యానికి ప్రతీక అని ఆయన జీవితం మనకు ఎప్పుడూ సరైన మార్గంలో నడవాలని నేర్పుతుందన్నారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు, రథోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అన్ని పండుగలు సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు. వారివెంట కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర్ రమేష్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు, పోలీసు సిబ్బంది, భక్తజనులు తదితరులు ఉన్నారు.





# ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

సూర్యాపేట(జనంసాక్షి):
ఏప్రిల్ 15 నుండి 17 వరకు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగే ప్రజానాట్యమండలి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజానాట్యమండలి ఎన్నో పోరాటాలు చేయడం ద్వారా కళాకారులకు గుర్తింపు కార్డులను ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు.గుర్తింపు పొందిన కళాకారులకు నెలకు 5వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాలలో 10 శాతం అవకాశం కల్పించాలని అన్నారు.ఏప్రిల్ 15న హైదరాబాదులో జరిగే కళాకారుల ర్యాలీలో జానపద,వృత్తి కళాకారులు, కోలాట కళాకారులు, చెక్కభజన కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.సంఘ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బూర్గుల ప్రభాకర్, పిడమర్తి అశోక్, జిల్లా సహాయ కార్యదర్శులు నందిపాటి సతీష్,యాతకుల ప్రవీణ్, కందుకూరి శ్రీకాంత్, సంధ్య, జిల్లా కమిటీ సభ్యులు దేవరకొండ వెంకన్న, పోలేపాక శ్రీను,సుజాత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొప్పోలులులో కనుల పండువగా

# శ్రీ సీతారాముల కళ్యాణం

**గుర్రంపోడు: మార్చి 28 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల పరిధిలోని కొప్పోలుగ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామివారికళ్యాణమహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్నట్లుగా, శ్రీరామనవమి మరుసటి రోజున శనివారం తెల్లవారుజామున ఈ లోకకళ్యాణ ఘట్టందిగ్విజయంగాజరిగింది.ఆలయ కమిటీ చైర్మన్ అయిత.గోనిపరమేషగౌడ్ఆధ్వర్యంలో,ఈవేడుకనుఅత్యంతప్రతిష్టాత్మకంగాని ర్వహించారు.శనివారంతెల్లవారుజామునుండేపురోహితులువేదమంత్రోచ్చార ణలమధ్య,మంగళవాయిద్యాలమోతతోసీతారాములకళ్యాణాన్నిశాస్త్రోక్తంగాజరి పించారు.స్వామివారికిపట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించి భక్తిప్రపత్తులతోవేడుకనునిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ అయిత గోని పరమేష్ గౌడ్, సర్పంచ్ మారపాక శంకర్,ఉప సర్పంచ్ అయితే గోని వెంకటేష్ గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు. యువకులు ఉత్సాహంగా ఏర్పాట్లలో పాల్గొనగా, గ్రామ పెద్దల పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించారు. కళ్యాణానంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామంలో ఎటు చూసినా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ధర్మానికి ప్రతిరూపం ఆదర్శవంతమైన పాలనకు నిదర్శనం శ్రీరాముడు

## కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్

**కొండమల్లేపల్లి, మార్చి 28 (జనంసాక్షి):**



ధర్మానికి ప్రతిరూపం ఆదర్శవంతమైన పాలనకు నిదర్శనం శ్రీరాముడు అని కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రథోత్సవ ముగింపు వేడుకలకు హాజరై శాంతి భద్రతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు చూపిన మార్గంలో నడుస్తూ సుభిక్షమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. రామయ్య ధర్మం నిజాయితీ సహనం కర్తవ్యానికి ప్రతీక అని ఆయన జీవితం మనకు ఎప్పుడూ సరైన మార్గంలో నడవాలని నేర్పుతుందన్నారు. ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు, రథోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అన్ని పండుగలు సోదర భావంతో జరుపుకోవాలని సూచించారు. వారివెంట కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర్ రమేష్, గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు, పోలీసు సిబ్బంది, భక్తజనులు తదితరులు ఉన్నారు.

# విజిలెన్స్ కమిటీ సభ్యురాలు అనిత సురేష్‌కు ఘన సన్మానం

**దేవరకొండ, మార్చి 28(జనం సాక్షి )**
నల్గొండ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా నియమితులైన యేకుల అనిత సురేష్ ను శనివారం దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అనిత సురేష్ శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ బాధ్యతాయుతమైన పదవి ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని, పారదర్శకమైన పాలన అందించడంలో తన వంతు పాత్ర పోషించి సమాజంలో మంచి గుర్తింపు



పొందాలని కోరారు. అనంతరం యేకుల అనిత సురేష్ మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా తనను ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా పర్యవేక్షిస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ యేకుల రాజారావు, పున్న వెంకటేష్, పున్న బిక్షమయ్య, డబ్బికార్ పెంటోజి, పెరికేటి శ్రీనివాస్ చారి, జూలూరి రేణు గౌడ్, పెద్దిరాజు, లైబ్రేరియన్ శారద మరియు బీసీ సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి నవరాత్రుల గాయత్రీ అనుష్ఠానం

**కొండమల్లేపల్లి, మార్చి 28 (జనంసాక్షి):** అఖిల విశ్వ గాయత్రీ పరివార్ శాంతి కుంజ్ హరిద్వార్ దక్షిణ భారత జోన్ ప్రతినిధి నరేంద్ర సింగ్ ఠాగూర్, సందీప్ భిషోయిల నిర్దేశాను సారంగా కొండమల్లేపల్లి గాయత్రీ పరివార్ నిర్వాహకులు శ్రీరామనవమి నవరాత్రుల సంద ర్భంగ గాయత్రి అనుష్టానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ పరివార్ నిర్వాహకులు విజుమూరు చంద్రమౌళి, నూతనగంటిటి జగన్ లు మాట్లాడుతూ శ్రీరామనవమి నవరాత్రుల సందర్భంగా కొండమల్లేపల్లి గాయత్రీ ప్రజ్ఞాపీట్ లో గాయత్రి అనుష్టానం నిర్వహించడం జరిగింది అన్నారు. గాయత్రి అనుష్టానం అంటే గాయత్రీ మంత్రాన్ని నియమ నిబంధనలతో నిర్దిష్ట సంఖ్యలో జరిపే ఉన్నత శ్రేణి ఆధ్యాత్మిక సాధన అన్నారు. ఈ సాధన 9 రోజులపాటు త్రికాల సంధ్య వందనంతో సాధన చేస్తారని అన్నారు. రోజుకు 27 మాలల చొప్పున తొమ్మిది రోజులలో 24 వేల జపాలు ఈ అనుష్టానంలో చేయడం జరిగిందన్నారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం త్రికాల సంధ్యా సమయంలో జపం చేయాలన్నారు. పవిత్రమైన, ప్రశాంతమైన స్థలంలో కూర్చుని జపం చేయాలన్నారు. ఈ అనుష్టాన సాధన వలన సాధకులలో ఏకాగ్రత పెరుగుతుందని, బుద్ధి వికాసం జరుగుతుందని, జ్ఞానోదయం కలుగుతుందని ముఖంలో తేజస్సు పెరుగుతుందని ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని అన్నారు. ఈ అనుష్టానసాధనను పరివార్ లేదా గురువుల మార్గదర్శకత్వంలో చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. శ్రీరామనవమి నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు అనుస్థానాన్ని దిగ్విజయంగా పూర్తిచేసిన 8 మంది సాధకులు ఘనంగా గాయత్రీ యజ్ఞాన్ని,పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 14 మంది దేవకన్యలకు పాదపూజ చేశారు. 12 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు కాళ్లు కడిగి, పాదాలకు పసుపు, గంధం, కుంకుమ తో అలంకరించి శాలువతో సత్కరించి పూలతో దీపాలతో ఆశీర్వదించారు. మంచి పుస్తకాలను బహుమతిగా అందించారు. చిన్న పిల్లలు దేవతలతో సమానం అని వారిని కొలుచుకుంటే దేవతలను కొలిచినట్లేనని అన్నారు. ఈ దీక్షలో కొంత భాగం అయినా నిత్యజీవితంలో కొనసాగించాలన్నారు. మాతా గాయత్రీ దేవి, పూజ్య గురుదేవులు శ్రీ వేదమూర్తి తపోనిష్ట యుగ దృష్ట పరమ పూజ్య పండిత శ్రీరామశర్మ ఆచార్య,



వందనీయ మాత భగవతీదేవి శర్మ ల ఆశీర్వాదం ప్రజలపై ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. మనుషులందరూ దేవతా స్వరూపులేనని తమలో ఉన్న చెడు స్వభావాన్ని వదిలేయాలన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో నేలపట్ల వాసుదేవ్, నూతనగంటి లక్ష్మీ జగదీశ్వర్, నేలంటి వెంకటేశ్వర్లు, మారం వెంకటేశ్వర్లు, దోమకొండ మంజుల, విడియాల నాగమణి, ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, గాజుల అజిత కుశాల్,నడ్డి శంకర్, విజయలక్ష్మి, సరస్వతి, లలిత,మలికంటి అంజి, కారుణ్య ప్రవీణ్, శ్వేతా శివరాం, సత్యనారాయణ, బొడ్డుపల్లి ధనలక్ష్మి, మల్లికా,సాయినాథ్, దీపిక, తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.



## ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం

**సూర్యాపేట(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని శ్రీవేదాంత భజన మందిరంలో శనివారం సీతారామచంద్రస్వామి మహా పట్టాభిషేకను ఘనంగా నిర్వహించారు. శ్రీరామ పట్టాభిషేకంను చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు, భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉప్పల లలిత ఆనంద్ ,సోమ సుమన్, ధరూరి రాఘవచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ సంకల్పం



**దేవరకొండ, మార్చి 28(జనం సాక్షి)** నల్గొండ జిల్లా డిండి మండలం టీ గౌరారం కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి కాలనీ ప్రజలు, పెద్దలు శ్రీకారం చుట్టారు. శనివారం నిర్వహించిన గ్రామ సమావేశంలో ఆలయ నిర్మాణ వ్యయం, నిధుల సేకరణపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణం కోసం రూ. 3,000 విరాళంగా ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ విరాళాలను ఏప్రిల్ 1 నుండి జూన్ 1వ తేదీ లోపు అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పేర్ల కళ్యాణి లింగమయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించడం అభినందనీయమని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఉపసర్పంచ్ పిల్లి లక్ష్మమ్మ మాట్లాడుతూ భక్తులు, గ్రామ పెద్దలు భక్తిశ్రద్ధలతో ఈ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిల్లి బాలయ్య, వార్డు సభ్యులు ఆంజనేయులు, పిల్లి వెంకటయ్య, విలేఖరి పేర్ల మహేష్, గ్రామ పెద్దలు నల్లగాసు సత్తయ్య, వరికుప్పల వెంకటేశులు, బద్దె శంకర్, యువకులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలను అందించి ఆదరణ పొందాలి

**సూర్యాపేట(జనంసాక్షి):** అన్ని సౌకర్యాలతో జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.చెన్నారెడ్డి ఆడిటోరియం ఏసీ కన్వెన్షన్ హాల్ ద్వారా ఉత్తమ సేవలను అందించి ఆదరణ పొందాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి రమేష్ అన్నారు. శనివారం ఆ ఎస్.చెన్నారెడ్డి ఆడిటోరియం ఎస్వీ కన్వెన్షన్ హాల్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అన్ని శుభకార్యాలు,వేడుకలకు, సమావేశాలు, సెమినార్ ల నిర్వహణకు అనువుగా అన్ని సౌకర్యాలతో విశాలమైన నూతన ఫంక్షన్ హాల్ ను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజల కోసం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు దేగల రమేష్ మదం ఉపేందర్, మదంశెట్టి నాగేశ్వరరావు, మదంశెట్టి వీరయ్య, నిర్వాహకు లు మానేపల్లి లక్ష్మయ్య పరిటాల రవి, మానేపల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దగూడెంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన సర్పంచ్

**భూదాన్ పోచంపల్లి, మార్చి 28 (జనంసాక్షి):** మండలంలోని పెద్దగూడెం గ్రామంలో తాళ్లపల్లి రజిత నిర్మించిన ఇందిరమ్మ ఇల్లుకు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పక్కీరు లత నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలు పేదలకు ఆశ్రయం కల్పిస్తున్నాయని, అర్హులందరికీ ఇల్లు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సిహెచ్ అరుణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

# బార్ కౌన్సిల్ సభ్యునికి ఘనంగా స్వాగతం పలికిన న్యాయవాదులు



**హుజూర్ నగర్, (జనంసాక్షి):** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేసి ఘన విజయం సాధించిన హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు టిటిడి మాజీ ధర్మకర్త సాముల రామిరెడ్డి తొలిసారిగా శనివారం హుజూర్ నగర్ కు రావడంతో న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో డప్పులు మోగిస్తూ బాణాసంచా కాలు స్తూ ఊరేగింపుగా తన ఇంటి వరకు తీసుకొచ్చారు. అక్కడ బ్రాహ్మణులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున న్యాయవాదులు, పుర ప్రముఖులు గజమాలలు, శాలువా, బొకే పూల దండలతో రామిరెడ్డి ని ఘనం గా సన్మానించారు. ఈ కార్య క్రమం లో బార్ అసోసియేషన్ సభ్య లు, పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**రామన్నపేట, మార్చి 28 (జనంసాక్షి):** మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన బైకాని నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహకారంతో మృతుని కుటుంబానికి 37 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాంపల్లి లింగయ్య, దండిగ నాగరాజు, కంకణాల శేఖర్ రెడ్డి, యాదగిరి,నరసింహ, శంకరాచారి, లింగయ్య, శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంలో అన్నం ఫౌండేషన్

# మానవతా స్పర్శ

## ఇద్దరు నిరాశ్రయులకు అన్నం ఫౌండేషన్ అండ





**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరం అర్బన్ పోలీస్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్ సమీపంలో రాత్రివేళ గుర్తు తెలియని సుమారు 30 సంవత్సరాల యువకుడు ఒంటిమీద ఎటువంటి వస్త్రాలు లేకుండా రోడ్లపై సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై స్థానికులు డయల్- 100కు సమాచారం అందించగా, అర్బన్ పోలీసుల సూచనల మేరకు, డిడబ్ల్యూఓ వేల్పుల విజేత సమాచారంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సదరు వ్యక్తిని రాత్రివేళనే చేరదీసి, పోలీసుల సమక్షంలో హాజరు పరిచారు. సదరు యువకుడు మతిస్థిమితం లేని స్థితిలో ఉండి, తన వివరాలు తెలియ జేయలేని పరిస్థితిలో ఉన్నాడు. అంతే కాకుండా, అతని శరీరమంతా గాయాలతో నిండిన దుస్థితి గమనార్హం. ఇదే తరహాలో మరో సంఘటన కల్లూరు ఆర్డీఓ కార్యాలయం సమీపంలో చోటుచేసుకుంది. సుమారు 30 సంవత్స రాల వయస్సు గల మరో వ్యక్తి అచేతన స్థితిలో, మాసిన వస్త్రాలతో ఏవిధమైన వివరాలు చెప్పలేని పరిస్థితిలో ఉన్నట్లు డీడబ్ల్యూఓ శ్రీమతి వేల్పుల విజేత తెలియ జేశారు. ఈ సమాచారం అందుకున్న అన్నం ఫౌండేషన్ బృందం వెంటనే కల్లూరు చేరుకుని, స్థానిక పోలీసుల సమక్షంలో ఆ వ్యక్తిని ఖమ్మంలోని తమ ఆశ్రయానికి తరలించింది. ఈ ఇద్దరు బాధితులకు అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సపర్యలు చేసి, తల వెంట్రుకలు తొలగించి, స్నానం చేయించి, శుభ్రమైన బట్టలు ధరింపజేసి, ఆహారం అందించి, వసతి కల్పించారు. తదుపరి వైద్య చికిత్స అందించి, వారు కోలుకున్న అనంతరం వారి కుటుంబాల ఆచూకీ కనుగొని అప్పగించేందుకు చర్యలు చేపడతామని ఫౌండేషన్ ప్రతినిధులు వెల్లడించారు.



## కబరస్తాన్ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన

**బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామపంచాయతీలో ముస్లీంల స్మశాన వాటిక వరకు సీసీ రోడ్డు, కబరస్తాన్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.30లక్షల ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో చేపట్టే నిర్మాణ పనులకు సర్పంచ్ బానోత్ సరోజ శనివారం శంకుస్థాపన చేశారు. ముస్లీం లు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సీఎస్ఆర్ నిధులతో ఈ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఐటీసీ మేనేజర్ విశ్వనాథం, బీఆర్ఎస్ నాయకులు బిజ్జం శ్రీనివాసరెడ్డి, దారం కృష్ణారెడ్డి, బిజ్జం వెంకట్రామిరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు మేడగం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు బుస్కాని నరేష్, ఇమడబత్తిన రామకృష్ణ, ఎడమకంటి పిచ్చిరెడ్డి, యారం వెంకట్రామిరెడ్డి, మొండెద్దుల వెంకటేష్ రెడ్డి, బానోత్ రామదాసు, మాజీ సర్పంచ్ బానోతు కృష్ణ, నాగిరెడ్డి, సానికొమ్ము రామచంద్రారెడ్డి, నరేష్ రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ ఆర్థిక సాయం



**భువనగిరి టౌన్, మార్చి 28 (జనం సాక్షి)** భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరా నగర్ కు చెందిన మాటూరు వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బర్రె పూజిత?జహంగీర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ, వార్డు ప్రజలకు ఎప్పటికప్పుడు అండగా ఉంటామని, సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, గోపి బాబు, కరకాల పోచయ్య, బూశపాక యాదగిరి, బర్రె క్రాంతి, బర్రె నరేందర్, భూషపాక బిక్షపతి, బర్రె మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఎం బంజర, సారపాక పంచాయతీల్లో బహిరంగ సంత వేలం పాటలు

**బూర్గంపహాడ్ మార్చి 28 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లిబంజర్, సారపాక పంచాయతీల్లో 2026-2027 ఆర్థిక సంవత్సరాలకు గాను వారాంతపు సంత వేలం పాటలకు సంబంధించి సోమవారం బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని ఆయా పంచాయతీల సర్పంచ్ కు బొర్రా సుభద్ర, గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ లు శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. మోరంపల్లిబంజర్ పంచాయతీలో సోమవారం ఉదయం 11 గంటలకు సంత బహిరంగ వేలం జరుగుతుందని, సారపాక పంచాయతీ కార్యాలయంలో 10 గంటలకు సంత వేలం పాట జరుగుతుందని, ఉన్నతాధికారుల సమక్షంలో ఈ సంత వేలం పాటలు జరుగుతాయని, నిబంధనలకు అనుగుణంగా జరిగే వేలం పాటలకు పాటదారులు సకాలంలో హాజరవ్వాలని పూర్తి వివరాలకు పంచాయతీ అధికారులను సంప్రదించాలని వారు కోరారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవా లలో భాగంగా శనివారం ఉదయం రథోత్సవంలో భక్తుల రామనామ స్మరణలతో వేద మంత్రాల నడుమ పట్టణంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీలు, కోలాట నృత్యాలు, భక్తుల కోలాహల నడుమ అంగరంగ వైభవంగా రథోత్సవ ఊరేగింపు జరిగింది రథోత్సవంకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పడుతూ జై శ్రీరామ్ నినాదంతో మార్మోగించారు. పుర వీధుల గుండా సాగిన రథోత్సవానికి మహిళలు రథానికి భక్తులు నీళ్లుపోసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా స్వాగతం పలికారు. యువకులు పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొని రథోత్సవాన్ని లాగి మొక్కులు చెల్లించుకున్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి**


అవంగాపురంలో సమభావనకు దారి కరువు

- ప్రభుత్వ భవనం చుట్టూ అక్రమ కంచెలు
- కబ్జా కోరల్లో కమ్యూనిటీ హాల్ స్థలం..?
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్థుల మండిపాటు

మాడుగులపల్లి

కళ్ళముందే కంచెలు పట్టించుకోని పాలకులు

దారి లేకపోతే భవనం ఎవరి కోసం?

జనంసాక్షి 28 Mar 2026 - Page 8

జనం సాక్షి ఇంపాక్ట్ అవంగాపురంలో

## తొలగిన సమభావన ఆక్రమణలు

- ○ వార్త ప్రచురితమైన గంటల్లోనే స్పందించిన రెవెన్యూ యంత్రాంగం
- ○ క్షేత్రస్థాయికి వెళ్లి అక్రమ కంచెలు తొలగించిన అధికారులు
- ○ హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

**మాడుగులపల్లి , మార్చి 28( జనంసాక్షి):**
మండల పరిధిలోని అవంగాపురం గ్రామంలో నిర్మిస్తున్న సమభావన సంఘం భవనానికి దారి లేకుండా కొందరు వ్యక్తులు అక్రమంగా కంచె వేసిన ఉదంతంపై జనం సాక్షి పత్రికలో వచ్చిన వార్తకు అధికారులు తక్షణమే స్పందించారు. శనివారం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామానికి చేరుకుని భవనం చుట్టూ అక్రమంగా పాతి ఉన్న సిమెంట్ స్తంభాలను, పెన్సింగ్ను తొలగించారు.భవనం స్థలం కబ్జా అవుతోందని, దారి మూసివేశారని జనం సాక్షి లో వచ్చిన కథనం మండలంలో సంచలనం సృష్టించింది. దీనిపై తహశీల్దార్ సీరియస్గా స్పందిస్తూ సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపారు. గిర్దావర్ (ఆర్.ఐ) సత్యనారాయణ, సర్వేయర్ రాము, పంచాయతీ కార్యదర్శి బషీర్ తదితరులు గ్రామాన్ని సందర్శించి, కబ్జాకు గురైన దారిని పరిశీలించారు. అధికారుల సమక్షంలోనే అక్రమంగా నాటిన స్తంభాలను పెకిలించి వేయించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

**జనం సాక్షికి కృతజ్ఞతలు**

సామాజిక సమస్యపై చొరవ చూపి, వార్త ప్రచురించి అధికారుల కళ్లు తెరిపించినందుకు జనం సాక్షి పత్రికకు, విలేకరికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారుల చర్యను స్వాగతించారు.



## ఉద్యమకారుల అసెంబ్లీ ముట్టడి జయప్రదం చేయండి

**చంద్రుగొండ, మార్చి 28( జనం సాక్షి ):**
ఈనెల 30న అసెంబ్లీ ముట్టడికి విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మలిదశ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ సంఘం జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే జాఫర్ డిమాండ్ చేశారు. స్వరాష్ట్ర స్వాధీన ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులు అలుపెరగని పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ఉద్యమకారులకు ఎటువంటి హామీల అమలు జరగలేదని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఉద్యమకారులకు పెన్షన్లు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యమకారుల సంఘం నాయకులు ఎండి జాకీర్ శ్రీరామ్ రమేష్ అంచ యాకయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి వార్డెన్లపై వేటు వేయాల్సిందే!

**హాస్టల్ విద్యార్థుల బియ్యం పప్పులు అమ్ముకుంటున్న వార్డెన్లను తక్షణమే విధులు నుండి తొలగించి వారిపై జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ డిమాండ్**








**చర్ల, మర్చి ప్రతినిధి 28,జనంసాక్షి :**
శ్రీరామ నవమి నాడు భద్రాచలం డిడి పర్ణశాల డ్యూటీలో భాగంగా గిరిజన బాలికల హాస్టల్ వార్డెన్ నాగమణికి ఫోన్ చేసి వంట ఏర్పాటు చెయ్యండి విజిట్ కి వస్తున్నాం అని చెప్పిమరి విజిట్ కి వచ్చారంటే దీనిని బట్టి ఆలోచిస్తే ఎం అర్ధం అవుతుంది అనేది జిల్లా అధికారులు అర్ధం చేసుకోవాలనీ చర్ల మండలంలో ఉన్న ఎస్టీ గర్ల్స్ హాస్టల్స్,సత్యనారాయణపురం ఎస్టీ బాయ్స్ హాస్టల్ విద్యార్థినీ విద్యార్థుల బియ్యం,పప్పులు అమ్ముకుంటూ నీళ్లచారు, చాలీచాలని అన్నం పెడుతూ వంట వాళ్ళు ముగ్గురు ఉన్నా విద్యార్థులతో వంట వండిస్తూ చపాతిలు కూడా రుద్దిస్తూ విద్యార్థుల పొట్టకొడుతుంటే ఎన్నిసార్లు డిడి కి ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదంటే దీన్నిబట్టి చూస్తే ఇందులో డిడి కి కూడా వాటా ఉందని స్పష్టంగా అర్థం అవుతుందని ఎటువంటి అనుభవం ట్రయినింగ్ తీసుకోని ఈ ఇద్దరు వార్డెన్ లను విధులలో నుండి తొలగించి అనుభవం కలిగిన వార్డెన్ లను ఏర్పాటు చెయ్యాలని పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్య నారాయణపురం ఎస్టీ బాయ్స్ హాస్టల్ వార్డెన్, అతను బయట ఉంటున్న సపరేట్ రూములో బియ్యం పప్పులు దింపుకుంటూ రోజు హాస్టల్ కు చాలి చాలని బియ్యం, పప్పులు బైక్ పై తెస్తూ వంట చేస్తున్న వర్కర్లకు ఇస్తున్నారనీ విద్యార్థులు అక్కడ వర్కర్లు మాట్లాడుతూ బయట కేజీ బియ్యం ముప్పై రూపాయలకి ఇస్తూ క్వింటా మూడు వేల రూపాయలకు అమ్ముకొని సొమ్ముచేసుకొని బోగాలు అనుభవిస్తున్నాడనీ విద్యార్థులు సార్ అన్నం సరిపోవడం లేదు చారు నీళ్లు నీళ్లు ఉంటుంది అని చెపితే మీరు ఎవరికి చెపుతారు చెప్పుకోండి నేను ఇలాగే పెడతాను ఎవడు వచ్చినా బొచ్చు కూడా పీకలేడని తప్పుడు పదాజాలంతో మాట్లాడుతూ విద్యార్థులను ఇష్టానుసారంగా కొడుతున్నాడని, మహిళా వర్కర్లతో కూడా తప్పుగా మాట్లాడుతూ ఇష్టాను సారంగా ప్రవర్తిస్తున్నాడని, హాస్టల్ వాతావరణం మొత్తం చెత్త చెదారంతో నిండి ఉందిని అనుభవం లేని ఇట్లాంటి వార్డెన్ ను తొలగించకపోతే 108మంది విద్యార్థులు వచ్చే సంవత్సరానికి యాభై శాంతం పడిపోతుందని అనుభవం కలిగిన వార్డెన్ ను తక్షణమే ఏర్పాటు చెయ్యాలని పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంగంగా ఐటీడీఏ పీఓని కోరటం జరుగుతుందని అన్నారు.పాతచర్ల ఎస్టీ గర్ల్స్ హాస్టల్ పిఎంహెచ్ కాలేజీ గర్ల్స్ హాస్టల్ ఈ రెండు హాస్టల్స్కు ఇంచార్జ్ గా ఉన్న వార్డెన్ నాగమణి కూడా అదే పద్ధతిలో బియ్యం పప్పులు పిఎంహెచ్ కాలేజీ విద్యార్థినీల హాస్టల్ లో వాచ్మేన్ గా పనిచేస్తున్న వెంకటమ్మ డబల్ బెడ్రుం ఇంట్లో దించుతూ అక్కడినుండి బయట వాళ్ళు వచ్చి కేజీ ముప్పై , రూపాయలకు క్వింటా మూడు వేల రూపాయలకు కొనుక్కొని పోతున్నారని వార్డెన్ లు అమ్ముకొనీ సొమ్ము చేసుకుంటూ జల్సాలు చేస్తున్నారని ఈ విషయాలు ఎవరికీ చెప్పొద్దని విద్యార్థులను భయందోళనకు గురిచేస్తూ దుర్మార్గానికి పాల్పడుతున్నవీరి ఇద్దరినీ విధులనుండి తొలగించి ఇటువంటి వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలనీ ఓర్పుతో అనుభవం ఉన్నావారిని పైన తెలిపిన రెండు హాస్టల్స్ కి వార్డెన్ గా నియమించాలనీ పివైఎల్ ప్రగతిశీల యువజన సంఘంగా జిల్లా అధికారులను కోరుతున్నామని లేనియడలా దశలవారి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



## ఘనంగా పెద్దతల్లి సరువుల ఊరేగింపు జాతర

**అన్నపురెడ్డిపల్లి మార్చ్ 28 (జనంసాక్షి)**
ఆదివాసి నాయకుపోడు ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లి జాతర గత ఐదు రోజులు నుండి రాజపురం గ్రామంలో ఎంతో ఉత్సాహంగా జరుగుతుంది.బియ్యం ఓడి కట్టుట,బూడిద పట్నం,పలు కార్యక్రమాలు చేసుకుంటూ శనివారం పెద్దతల్లి అమ్మవారి సరువుల ఊరేగింపు జాతర భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు,మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గుండాల సరువులు గ్రామంలో ఊరేగింపుగా గ్రామంలో ప్రజలు అందరు పాల్గొని ఆలయం దగ్గర ఉన్న పందిర్లు ఎక్కించారు.ఈ కార్యక్రమంలో రాములు, రంగ, కన్నయ్య, అర్జయ్యనాగరాజు, నరసింహా రావు, బాలు,రాజా,సీతయ్య,భద్రయ్య,పకీరు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకలు





**మధిర, మార్చి 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన నాటి నుండి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా శనివారం మధిర మండలం రామచంద్రపురం గ్రామంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ రామచంద్రాపురం గ్రామ సర్పంచ్ మేదరమట్ల లీలా వతి పాల్గొని నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు జోవెన బోయిన వెంకటకృష్ణ అనుష స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోకారంగా ఉంటానికి సరైన వసతి లేక రేకుల షెడ్డు కింద గడిపామని అటువంటి సందర్భంలో గత పది సంవత్సరాలు పాత ప్రభుత్వం గాలికి వదిలేసినప్పటికీ ఇప్పటి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకుందని ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ముందుకు వెళు న్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మేదరమెట్ల నరసింహారావు దేవరపు కృష్ణయ్య సంపసాల రమేష్ దేవరపు జగదీష్ బొగ్గుల కృష్ణారెడ్డి కోటా డేవిడ్ బట్టా గోపాల కృష్ణ కాకర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలి:ఎస్సై క్రాంతి కుమార్

**తుంగతుర్తి మార్చి 28 (జనం సాక్షి)**
ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణం చేస్తూ సురక్షితంగా గమ్యస్థానం చేరాలని తుంగతుర్తి ఎస్సై ఆర్ క్రాంతి కుమార్ అన్నారు, శనివారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో రాష్ట్ర పోలీసు శాఖ రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఏర్పాటు కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ట్రిపుల్ రైడింగ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు, తల్లిదండ్రులు తమ, పిల్లలకు వాహనాలు ఇవ్వడం నేరంగా పరిగణించబడతారని అన్నారు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని అన్నారు, ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు.ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షిత ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల జాగ్రత్తల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.




## భరత్ లో ఘనంగా గాడ్యుయేషన్ డే వేడుకలు

**మధిర, మార్చి 28 (జనంసాక్షి):**
భరత్ విద్యా సంస్థలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని ఆకాంక్షించారు. భరత విద్యా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారి భవిష్యత్తు కోసం అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహిం చడం అభినందనీయమని ఆమె అన్నారు.ఈ సందర్భంగా భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ శీలం వెంక రెడ్డి మాట్లాడుతూ పిల్లలను అభినందిం చారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోమధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత ,వైస్ చైర్ పర్సన్ కోన ధని కుమార్, 6వవార్డు కౌన్సిలర్ వేమిరెడ్డి లక్ష్మి తులసి గారు ,15వ వార్డు కౌన్సిలర్ నకిరికంటి రాజేశ్వరి, భరత్ విద్యాసంస్థల అధినేతలు శీలం వెంకట రెడ్డి శ్రీమతి విద్యాలత , రిటైర్డ్ యమ్.డి.ఓజ. రామలింగారెడ్డి పాఠశాలల ప్రిన్సిపల్స్ జింకల కోటేశ్వరరావు,డీన్ ఎ.రవీందర్ రెడ్డి, ప్రైమరీ ప్రిన్సిపల్ తాంద్ర ఉమా, ఇన్చార్జి బెల్లంకొండ స్రవంతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.